# రాజేంద్రనగర్ లో కలకలం రేపిన డ్రగ్స్

## పార్టీలో డ్రగ్స్ ఓవర్ డోస్తో వ్యక్తి మృతి
## రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లి లో ఘటన



**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** ఓ పార్టీలో యువకుడు డ్రగ్స్ ఓవర్ డోస్ తీసుకొని మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలోని ఓ అపార్ట్మెంట్లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ శివరాంపల్లిలోని కెన్వర్త్ అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 805లో గత కొంతకాలంగా అహ్మద్ అలీ అతని స్నేహితుడు మరో ఇద్దరు యువతులు లివింగ్ రిలేషన్షిప్లో

వివరాలు 6లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 7, నవంబర్ 2025
www.prajajyothinews.com



# మహిళా సాధికారతే..
# ప్రభుత్వ లక్ష్యం

**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** మహిళా సాధికారతె లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 200 మంది మైనార్టీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వం మహిళల కొరకు అనేక పథకాలు తీసుకువచ్చింది అన్నారు. నియోజకవర్గంలో పేదరికం ఉన్న మైనారిటీ మహిళల స్వయం ఉపాధి పొందేందుకు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ కుట్టు మిషన్లు పంపిణీ తోడ్పాటున అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా

వివరాలు 6లో..

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
రాజేంద్రనగర్ లో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం
200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు
పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



# రాజేంద్రనగర్ లో డ్రగ్స్ ముఠా అరెస్ట్

- ఆరుగురు అరెస్ట్, మరొకరు పరార్
- నిందితుల నుండి 18 గ్రాముల డ్రగ్స్, 130 గ్రాముల గంజాయి, 5 సెల్ ఫోన్లు సీజ్
- ఇంస్టాగ్రామ్ ఆధారంగా డ్రగ్స్ సప్లై
- బెంగళూరు నుండి తీసుకువచ్చి హైదరాబాదులో అమ్మకం

వివరాలు 6లో..



# పోటీకి సిద్ధం అవుతున్న రవీందర్ యాదవ్

- శేరిలింగంపల్లి నియోజకవర్గంపై పట్టు పార్టీలకు అతీతంగా అందరి మద్దతు
- అన్ని డివిజన్ లో బలమైన మద్దతు దారులు కేసీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి ఎంట్రీ
- విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా వైసీపీ అధినేత జగన్ తో సన్నిహిత సంబంధాలు
- వచ్చే ఎన్నికల్లో పోటీ దిశగా సిద్ధం

వివరాలు 3లో..



# కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఒక్కమంచి పని కూడా చేయలేదు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలి

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా



గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఎర్రగడ్డ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధాల హామీలతో ప్రభుత్వంలోకి వచ్చిందని, రెండేళ్లు గడిచినా కూడా ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్ చేస్తున్న విధ్వంసాన్ని ప్రజలు ఇప్పటికే గమనించి తిరిగి కేసీఆర్ పరిపాలనే కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ప్రచారంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 6(ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు కొల్లూరు లోని ప్రభుత్వ డబల్ బెడ్ రూమ్ వసతి సముదాయంలో కాలనీవాసులకు సత్వరమే మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రధాన సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కాలనీలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు పరిష్కారం దిశగా అధికారులతో చర్చించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లేచోట ఇన్ అండ్ అవుట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి , మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం, ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ నిర్మాణానికై ఐదు లక్షల రూపాయలు ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం ప్రస్తుత మన తెలంగాణ ప్రభుత్వం అని చెప్పడం జరిగింది.

## జడ్పీ హైస్కూల్ లో ముగిసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో ఖో క్రీడాకారుల శిక్షణ శిబిరం

### - క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ చేసిన ఖోఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి



**శామీర్ పేట్, నవంబర్ 06, (ప్రజాజ్యోతి)** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని జెడ్పి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో – ఖో పురుషుల జట్టు గత పది రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో – ఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి విచ్చేసి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుండి 9 వరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యే 58వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో – ఖో పోటీలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పాల్గొంటుందని గత పది రోజుల నుండి ప్రతిరోజు ఉదయం సాయంత్రం 18 మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో చేసినటువంటి పొరపాట్లను సరిదిద్దుకొని మరలా పునరావృతం కాకుండా చూడాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. శిక్షణ శిబిరం నిర్వాహనకు సహకరించినటువంటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు మంజుల, ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాష్ కు ధన్యవాదాలు తెలిపారు. ట్రాక్ సూట్స్ తన సొంత నిధులతో సమకూర్చినట్టు, ప్లేయింగ్ కిట్ దుస్తులను సీనియర్ క్రీడాకారుడు మన్మద్ కుటుంబ సభ్యులు వితరణ చేయడం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి , యుటిఎఫ్ మండల అధ్యక్షుడు తిరుమలేష్, ఉపాధ్యాయ బృందం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో – ఖో సంఘం కార్యనిర్వహక కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ క్రీడాకారులు వినోద్ కుమార్, సోమేష్, మన్మద్, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ లోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం సాయంత్రం జోగిపేట భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అయ్యప్ప స్వాములతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, లింగం, అంజయ్య యాదవ్, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన పిడికిటి గోపాల్ చౌదరి



**కూకట్ పల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఏజీ కాలనీలో అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, అరవింద రెడ్డి, చలసాని నళినీకాంత్, రాజు ముదిరాజ్, కళ్యాణ్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వెంగళరావు నగర్‌లో బీజేపీ నాయకులు రావుల శేషగిరి, శేఖర్ యాదవ్ ఇంటింటా ప్రచారం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 6(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరిజూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వెంగళరావు నగర్ 125,126,124 బూతులలో ఇంటింటా ప్రచారంలో బండారి విజయలక్ష్మి పాటు కలిసి పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి , జే.కే శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ, జోగారావు, రమాదేవి, శారద పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వెంగళరావు నగర్‌లో బీజేపీ నాయకులు రావుల శేషగిరి, శేఖర్ యాదవ్ ఇంటింటా ప్రచారం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 6(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరిజూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వెంగళరావు నగర్ 125,126,124 బూతులలో ఇంటింటా ప్రచారంలో బండారి విజయలక్ష్మి పాటు కలిసి పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి , జే.కే శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ, జోగారావు, రమాదేవి, శారద పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తే మెట్టెలు అందజేత



**కేశంపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొంగరి చెన్నయ్య కుమార్తె అనిత వివాహానికి పూస్తే మెట్టెలను బిఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ గురువారం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉడిత్యాల వెంకటేష్ ,కానం కృష్ణయ్య గౌడ్ ,కానం సత్యం గౌడ్ ,కానం ఉదయ్ గౌడ్ ,బుర్రి సాయి గౌడ్ ,శివ గౌడ్ ,రామకృష్ణ తదితరులు ఉన్నారుకపోకలు బంద్

## డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దు

### -జిల్లా ఆదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన రైతులు



**శామీర్ పేట్, నవంబర్ 06,(ప్రజాజ్యోతి)** తూముకుంట మున్సిపాలిటీ బొమ్మరాసి పేట పరిధిలోని సర్వే నెంబర్ 322 గల నాలుగు ఎకరాల భూమిలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయద్దని గురువారం బొమ్మరాసి పేట గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అధిక శాతం రైతులు ఉన్నారని పశువుల మేత కోసం ఉపయోగించే భూముల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ ప్రాంతం లో రైతులు కూరగాయలు, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తారని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఇక్కడ భూమి, నీరు, కలుషితమై ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. అధికారులు గమనించి డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు నిర్మాణం చేపట్టొదని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రాఘవరెడ్డి, దాసులు రమేష్ ప్రభాకర్,నర్సింగరావు ,యాదగిరి, లక్ష్మారెడ్డి,కిరణ్ రెడ్డి, తల్లా నర్సింహారెడ్డి,కందుల సత్యనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

### -సీఐ పవన్ కుమార్ రెడ్డి



**మొయినాబాద్, నవంబర్06 (ప్రజా జ్యోతి )**సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి సూచించారు. గుర ువారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చైతన్య యూనివర్సిటీలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఈ ఆధు నిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. దాన్ని ఆసం ాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్ఐ కిషన్ సింగ్, ఎస్ఐ నయిమొద్దీన్, కలశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటీకి సిద్ధం అవుతున్న రవీందర్ యాదవ్

- శేరిలింగంపల్లి నియోజకవర్గంపై పట్టు
పార్టీలకు అతీతంగా అందరి మద్దతు
- అన్ని డివిజన్ లో బలమైన మద్దతు దారులు
కేసీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి ఎంట్రీ
- విద్యార్థి దశనుంచే గులాబీ జెండా
వైసీపీ అధినేత జగన్ తో సన్నిహిత సంబంధాలు
- వచ్చే ఎన్నికల్లో పోటీ దిశగా సిద్ధం
అవకాశం ఇవ్వాలని కోరుతున్న క్యాడర్







**శేరిలింగంపల్లి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ పోటీకి సై అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారాస నుంచి బరిలో దిగేందుకు సిద్ధం అవుతున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్ లో విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. పార్టీ పిలుపు ఇవ్వడంతో రంగంలోకి దిగి విజయవంతం చేసేలా తన వ్యూహ రచనతో అందరిని ఆకట్టుకుంటున్నారు. పార్టీ ఏ కార్యక్రమం అయినా శేరిలింగంపల్లిలో రవీందర్ యాదవ్ అన్నీ తానై ముందు ఉంటున్నారు. యువతను ఆకర్షించేలా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఒక వేళ ఉప ఎన్నిక వచ్చినా బరిలోకి దిగేలా ముందు చూపుతో భవిష్యత్ కు దారులు వేసుకుంటున్నారు.

**అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలు**

బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం మొదటి నుంచి శ్రమిస్తూ వస్తున్న రవీందర్ యాదవ్.. పార్టీ మాట, కేసీఆర్ పిలుపే తనకు శిరోధార్యం అంటారు. ఇటు కేటీఆర్, అటు హరీష్ రావుతో అత్యంత ఆప్తుడిగా ఉంటూ వస్తున్నారు. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. భారాసలోనూ అందరు మెచ్చిన నేతగా రాణిస్తూ తనదైన స్టైల్ లో దూసుకుపోతున్నారు. శేరిలింగంపల్లిలో యువనాయకుడు అన్ని తానై నడిపించేందుకు సిద్ధం అయ్యారు.

**నియోజకవర్గంలో బలమైన మద్దతు దారులు**

శేరిలింగంపల్లిలో రవీందర్ యాదవ్ విస్తృత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేదల కోసం పరితపించే నేతగా నిలుస్తున్నారు. తన సొంత సేవా సంస్థ తెలంగాణ సోషియో కల్చరల్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, పేదలు, బతుకు దెరువు కోసం వచ్చిన వారికి అన్నా అంటే నేను ఉన్నాను అని భరోసాను కల్పిస్తున్నారు. శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ లల్లో కూడా రవీందర్ యాదవ్ మద్దతు దారులు బలంగా ఉండటం ఆయనకు కలిసి రానుంది. యువత, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రవీందర్ యాదవ్ వెంట నడుస్తుండటంతో అందరి చూపు ఇప్పుడు యువనేత వైపు మళ్లింది. ఈ సారి పార్టీ అవకాశం ఇవ్వాలని క్యాడర్ బలంగా కోరుతుంది.

# తాళ్లపాక అన్నమాచార్య సంగీత మహోత్సవం

- తందనాన - అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీ 2025'
- దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు
12 దేశాల నుంచి 600 పైగా ఎంట్రీలు
- డిసెంబర్ 20న అన్నమయ్యపురంలో గ్రాండ్ ఫినాలే




**శేరిలింగంపల్లి,నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** తాళ్లపాక అన్నమాచార్య సంగీత వైభవాన్ని గుర్తు చేసే లక్ష్యంతో 'తందనాన – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీ 2025' గ్రాండ్ ఫినాలే డిసెంబర్ 20వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ దగ్గర ఎన్ఏసీ రోడ్డులో ఉన్న అన్నమయ్యపురంలో నిర్వహించనున్నట్లు అన్నమాచార్య భావన వాహిని వ్యవస్థాపక అధ్యక్షురాలు పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు హైటెక్ సిటీలో ఉన్న సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తనల్లో కనిపించే ప్రసిద్ధ తందనాన (పద విరామ గానం) సార్వత్రిక సమానత్వం, భక్తి భావం,సామరస్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ పోటీ ద్వారా అన్నమయ్య కీర్తనల సంగీత వైభవం, ఆయన సార్వజనీన సందేశం జాతి, మతం,భాష,భూభాగం అనే అన్ని హద్దులను దాటి ప్రపంచ వ్యాప్తంగా వినిపించబడుతుందని చెప్పారు. అన్నమయ్య రచించిన ఈ సంగీత సంపదను ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువత, కళాభిమానులు, సంగీత విద్వాంసులు పాడడం ఈ పోటీ ప్రత్యేకత అన్నారు. ఈ పోటీలో ప్రపంచం నలుమూలల నుంచి పాల్గొనడం ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ పోటీలో యువ అభిరుచి గల కళాకారులు నుంచి అనుభవజ్ఞులైన సీనియర్ గాయకుల వరకు మూడు వయసు విభాగాలలో పాల్గొనే అవకాశం కల్పించామన్నారు. ఈ పోటీ కోసం దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు దుబాయ్,సింగపూర్, అమెరికా సహా 12 దేశాల నుంచి 600 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. వీటిని అనుభవజ్ఞులైన సంగీత నిపుణుల ప్రత్యేక జ్యూరీ బృందం అత్యంత జాగ్రత్తగా పరిశీలించిందన్నారు. ఈ ప్రక్రియ అనంతరం గ్రాండ్ ఫినాలే కోసం తొమ్మిది మంది గాయకులను ఎంపిక చేయనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని అన్నమయ్యపురం వేదికగా జరగనున్న గ్రాండ్ ఫినాలేలో ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్లు కార్యక్రమాన్ని నడిపిస్తారన్నారు. అదే రోజు విజేతలను ప్రకటించడానికి ప్రత్యేక వేడుక నిర్వహించనున్నామని చెప్పారు. గ్రాండ్ ఫినాలేలో విజేతలుగా నిలిచే ముగ్గురు గాయకులకు మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శైలజ కిరణ్ సహకారంతో గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నామన్నారు. విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా విజయవాడలో జరిగే ప్రత్యేక వేడుక లో బంగారు పతకాలను అందజేయనున్నారని తెలిపారు. ఈ గ్రాండ్ ఫినాలేకు పరమపూజ్య చినజీయర్ స్వామి ప్రధాన అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు .సంగీతం ,ఆధ్యాత్మికత, కళలను ఆదరించే పలువురు విశిష్ట అతిథులుగా ఈ వేదికను అలంకరి ంచనున్నారనిచెప్పారు. ఈ చారిత్రాత్మక సాంస్కృతిక మహోత్సవానికి సిద్ధమవుతున్న తరుణం లో అన్నమాచార్య భావన వాహిని తరఫున దాతలు,కళాభివ ానులు, ఆధ్యాత్మిక సేవక ులు,శ్రేయోభిలాషులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. మీ అమూల్యమైన సహకారం, ప్రోత్సాహం,తాళ్లపాక అన్నమాచార్య సంగీత, భక్తి వారసత్వాన్ని కొనసాగించడంలోనూ భవిష్యత్తు తరాలకు భక్తి విలువలతో కూడిన సంగీత పంథాను అందించడంలోనూ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. జ్యోత్స్న కొంపల్లి, ప్రోగ్రామ్ డైరెక్టర్, తందనానా – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీ 2025 సుబ్బా రావు, కార్యక్రమ సలహాదారు,తందనానా – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీ 2025బీ డా. నంద కుమార్, మేనేజింగ్ ట్రస్టీ, అన్నమాచార్య భావన వాహిని తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి ని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



కూకట్ పల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) : జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం

మహిళా శక్తి ప్రతిఫలంగా నిలవాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి, వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సునీత, సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేస్తోంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అందుకే ప్రతి మహిళ కాంగ్రెస్ పార్టీ వెనుక నిలబడాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం సమృద్ధి కలిగించే పథకాలను అమలు చేస్తోంది అని పేర్కొన్నారు.

# విద్యుత్ ఏడిఈ శివపసాద్ ను సన్మానించిన వెంకట్ రెడ్డి కాలనీవాసులు

### - అధికారుల పై ప్రజలకు నమ్మకము కలగాలంటే సమస్యలను పరిష్కరించాలి

**శేరిలింగంపల్లి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ పరిధిలో వెంకట్ రెడ్డి కాలనీలో గచ్చిబౌలి విద్యుత్ ఏడిఈ శివకృష్ణప్రసాద్ వారి సిబ్బందిని సన్మానించిన డాక్టర్. చింతా వేంకటేశ్వర రావ్ వెంకటరెడ్డి కాలనీ సభ్యులు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి కాలనీ వాసులకి ముందుగా మాట ఇచ్చిన ప్రకారం 02/11/2025 రోజున వెంకటరెడ్డి కాలనీకి సందర్శించిన సందర్భంలో పది రోజుల్లో మీ సమస్యను పూర్తి చేస్తానని హామీ ఇచ్చి మూడు రోజుల్లోనే పూర్తిచేసి మాట నిలుపుకున్న గచ్చిబౌలి విద్యుత్ ఏడిఈ శివకృష్ణప్రసాద్ నీ వారి సిబ్బంది సబ్ ఇంజనీర్ వరుణ్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,లైన్ ఇన్స్పెక్టర్ బ్రహ్మం, లైన్మెన్ ఎండి. రబ్బానీ,రమేష్ రెడ్డి,డిపార్ట్మెంట్ లోని ఇతర సిబ్బందికి సన్మానించిన వెంకటరెడ్డి కాలనీ వాసులు, ప్రజల సమస్యలపై స్పందించి వారికి ఇచ్చిన మాట ప్రకారం పని పూర్తి చేస్తే ప్రతి డిపార్ట్మెంట్ పై ప్రజలకు నమ్మకము




కలుగుతుందని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్గొని జయప్రదం చేసిన కాలనీవాసులు డాక్టర్. చింతా వెంకటేశ్వర రావ్, సహారా కృష్ణ ముదిరాజ్,ఆనందం వడ్ల, గోవింద్ వాగ్మోరె,యువరాజ్ పౌల్కర్, ఈశ్వర్ పౌల్కర్, ముకుంద్ లాల్ పురుషోత్తం,ముకుంద్ లాల్ లోకేష్, కమల్ కిషోర్ శర్మ, చల్లా శ్రీనివాస్, శివకుమార్, నీలి జ్ఞానేశ్వర్, ఈట్లపూర్ ప్రభాకర్ రెడ్డి,అలివేణి, అరుణ, రత్నకుమారి పాల్గొన్నారు.

# అన్యక్రాంతతకు గురవుతున్న వక్ఫ్బోర్డ్ భూమి

### - మైనార్టీ వక్ఫ్ బోర్డ్ భూమిని కాపాడండి



**కేశంపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని సంగం గ్రామంలో ఉన్న వాక్స్ బోర్డు భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా మైనింగ్ చేయడానికి అనుమతులు పొందే దిశగా ప్రయత్నం చేస్తున్నారని అట్టి భూములను అన్య క్రాంతతకు గురి కాకుండా చూడాలని తాసిల్దార్ కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు గ్రామ సమీపంలోని సర్వేనెంబర్ 20 కి చెందిన భూమి కి సంబంధించిన భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని ఫిర్యాదులు తెలియజేశారు దీనికి సంబంధించిన వివరాలను మైనింగ్ శాఖకు తప్పుడు సమాచారం ఇచ్చి మైనింగ్ అనుమతులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు అట్టి అనుమతులను ఆపివేయాలని సంగేమ్ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు షకీల్ సలీం లు కేశంపేట తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు సంఘం గ్రామంలోని సర్వే నంబర్ 28 బంధించిందని అధికారికంగా గెజిట్ కూడా ఉందని గజేటు సీరియల్ నెంబర్ 31 378 గా నమోదయ్ ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు అయితే సర్వే ఆఫ్ వక్ఫార్డ్ ప్రాపర్టీకి సంబంధించిన ధ్రువ పత్రాలను తాసిల్దారుకు అందించి దీనిపై తగు చర్య తీసుకోవాలని వారు కోరారు

# విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి.

### - డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు.

**బోయినపల్లి,నవంబర్ 06. (ప్రజాజ్యోతి):** డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఇన్స్పెక్టర్ తిరువాతి రాజు అన్నారు. బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసులు గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమని వివరిస్తూ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి ఎస్సై లు శివ శంకర్ , గణేష్ గౌడ్ ,



అవినాష్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన కూకట్ పల్లి సీఐ సుబ్బారావు



**కూకట్ పల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) :** సైబర్ జాగరూక్త దివస్ సందర్భంగా కూకట్‌పల్లిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వెనుక ఉన్న అవినాష్ కళాశాలలో సైబర్ మోసాల పై కూకట్ పల్లి సీఐ సుబ్బారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రతను నిర్ధారించడానికి నివారణ చర్యల గురించి విద్యార్థులకు సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సైబర్ అవగాహన యొక్క ప్రాముఖ్యత, సురక్షితమైన డిజిటల్ పద్ధతులు, బాధ్యతాయుతమైన ఇంటర్నెట్ వినియోగం యొక్క పాత్రను సిఐ సుబ్బారావు నొక్కిచెప్పారు. సురక్షితమైన సైబర్ అలవాట్లపై అంతర్దృష్టిని పొందడానికి విద్యార్థులు చురుకుగా పాల్గొని అధికారులతో సంభాషించారు.

# ఫతేనగర్‌లో వైభవంగా శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి పునఃప్రతిష్ఠ

### ఉత్సవ ఊరేగింపు, స్వంత ఖర్చుతో మహోత్సవాన్ని ఘనతపరిచిన దాత కంచి మహేందర్



**బాలానగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్ పరిధిలోని శ్రీ శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న జీర్ణోద్ధారణ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు భాగంగా బుధవారం సాయంత్రం దేవతల అలంకార రథయాత్ర ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి దాతగా, నిర్వాహకుడిగా వ్యవహరిస్తున్న కంచి మహేందర్ స్వయంగా అన్ని ఏర్పాట్లను తానే భరించడం విశేషం. భక్తుల సౌకర్యం కోసం బాధ్యతను తీసుకుని ఏ విషయంలోనూ రాజీ పడకపోవడం స్థానికంగా ప్రశంసల పర్వాన్ని తెచ్చింది. డప్పులు, భజన బృందాలు, మేళ తాళ ధ్వనులతో కూడిన ఈ పర్యటనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామికు ప్రత్యేక పూజలు చేశారు. రథంపై వివిధ అలంకార విరాజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వీధి వీధి భక్తులతో కిక్కిరిసిపోయి ంది. దేవాలయం అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం అవసరమైనా ముందుండే మహేందర్ పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

**అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం చేయడం ఆనందంగా ఉంది**

భావోద్వేగంగా గురైన కంచి మహేందర్

జీర్ణోద్ధారణ పనులు పూర్తయ్యాక పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు కూడా మరింత వైభవంగా చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తి, సేవ, సనాతన సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పునఃప్రతిష్ఠ మహోత్సవ ఊరేగింపు ఫతేనగర్‌కు కొత్త ఊపునిచ్చింది. భక్తి కార్యక్రమాలలో ముందుండి ఇలాంటి సేవలు అందిస్తున్న దాత కంచి మహేందర్ సేవా తపస్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుంది.

### టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."



**కూకట్ పల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ వాసుల ఆత్మీయ సమావేశానికి హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పోకుండా కలిశారు.

# రాజేంద్రనగర్‌లో కలకలం రేపిన డ్రగ్స్

**పార్టీలో డ్రగ్స్ ఓవర్ డోస్తో వ్యక్తి మృతి**
**రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో ఘటన**





**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** ఓ పార్టీలో యువకుడు డ్రగ్స్ ఓవర్ డోస్ తీసుకొని మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలోని ఓ అపార్ట్మెంట్లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ శివరాంపల్లిలోని కెన్వర్త్ అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 805లో గత కొంతకాలంగా అహ్మద్ అలీ అతని స్నేహితుడు మరో ఇద్దరు యువతులు లివింగ్ రిలేషన్షిప్లో అక్కడే నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి నలుగురు కలిసి పార్టీ చేసుకున్నారు. అహ్మద్ అలీ (28) ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వెంటనే ఈ విషయాన్ని గమనించిన స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందజేశారు. అయితే, పోలీసులు ఘటన స్థలానికి చేరుకునే లోపే అహ్మద్ అలీ మృతి చెందాడు. విచారణలో భాగంగా గత రాత్రి అహ్మద్ అలీతో మరో యువకుడు ఇద్దరు యువతులు డ్రగ్స్ పార్టీ చేసుకున్నట్లుగా పోలీసులు గుర్తించారు. అధిక మోతాదులో డ్రగ్స్ వాడడం వల్లే అహ్మద్ అలీ మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. ఈ మేరకు అహ్మద్ అలీ డ్రగ్స్ ఓవర్ డోస్ తీసుకోవడం వల్లే మృతిచెందినట్లు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని

**-ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్**
**-శంషాబాద్‌లో కళ్ళకు గంతులు కట్టుకుని ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన**




**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ పూర్తిగా ప్రభుత్వ భాధ్యత అని వాటిని ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, విడుదల చేయకుండా కాలయాపన చేయడం తగదని ,కమిటీ వేసి అధ్యయనం చేయడం ఆహ్వానించదగ్గ విషయమేనని కానీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వం చూపాలని అన్నారు. రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ ఇవ్వవలసిన ఫీజులను విడుదల చేయలేదు. కమిటీలు పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం ఫీజుల బకాయిలు విడుదల కోసం శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. అధ్యయనం చేసి, నిర్ణయిస్తామని చెప్పడం అంటే పూర్తిస్థాయిలో ప్రభుత్వం తమ భాధ్యత నుండి తప్పుకోవడమే అన్నారు. తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, తరుణ్, సతీష్, సాయి, కిరణ్, ఇస్మాయిల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమించిన రోడ్డును తీసివేయాలని హైడ్రాకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**-గతంలో వేసిన రోడ్డు ఇప్పుడెలా ప్రయివేట్ వ్యక్తి స్థలంగా మారుతుందని స్థానికుల ప్రశ్న**



**శేరిలింగంపల్లి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ లోని మక్తా మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్,మదీనా గూడ మెయిన్ రోడ్ కు వెళ్ళే రోడ్ ను మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద అక్రమంగా ఆక్రమించి ఫెన్సింగ్ వేసి నిర్మాణం చేపట్టిన దాన్ని తొలగించాలని కోరుతూ వివిధ కాలనీల వాసులు, మక్తా మహబూబ్ గ్రామస్తులు స్థానిక కార్పొరేటర్, జి హెచ్ ఎం సి, హైడ్రా అధికారులకు పిర్యాదులు చేసినట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ కాలనీ లో అపార్ట్ మెంట్ లు కొనుక్కొని నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్నామని, గతంలో మేము అపార్ట్ మెంట్ లు కొనుక్కున్నప్పుడు ప్రభుత్వ పాటశాల ను ఆనుకొని మాకు సక్రమ రోడ్ మార్గం ఉండేదని తెలిపారు. ఈ రోడ్ గుండానే మేము రాకపోకలు సాగించేవారమని. మీ ఆధ్వర్యంలో జీ హెచ్ఎం సి కుడా గత సంవత్సరం సుమారు 2 కోట్లతో సీసీ రోడ్ కుడా వేసి సౌకర్యవంతగా రోడ్ ను అభివృద్ధి చేసారన్నారు. జేపీ నగర్ నుండి చందానగర్ కి అనుసంధానం చేయడంతో ప్రయాణికులు చాల సౌకర్యవంతగా ప్రయాణం సాగించేవారని పేర్కొన్నారు. ఉన్నట్టుండి ఒక రోజు ఈ రోడ్ పైన కాలనీ లో ఉంటున్న వి. కిషోర్ కుమార్ అను ఒక కబ్జా దారుడి కన్ను పడింది. ఈ రోడ్ తనదే అని తనకు పూర్వీకుల ద్వార సంక్రమించిన ఆస్తి అని రోడ్ కి అడ్డంగా కంచె వేసి అందులో అక్రమ నిర్మాణం చేపట్టి కాలనీ వాసులకు అత్యంత ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఇదేం అని ప్రశ్నిస్తే బయ భ్రాంతులకు గురి చేసి మీ దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అని కంచే ని మరింత పటిష్ట పరిచి రోడ్ కి అడ్డంగా ఒక గోడ నిర్మాణం చేసి కాలనీ వాసులకు అనేక కష్టాల పాలు చేస్తున్నాడనీ ఆవేదన వ్యక్త%శీ% చేశారు. గత వారం ఒక కంటైనర్ ని అడ్డంగా ఉంచి రోడ్డు ను పూర్తిగా కబ్జా చేశాడనీ తెలిపారు. కావున తమరు దయార్థ హృదయంతో స్పందించి ఈ విషయం పైన తగు చర్యలు తీసుకొని రోడ్ కి అడ్డంగా అక్రమంగా నిర్మించిన గోడను మరియు కంటైనర్ బాక్స్ ను తొలగించి ఆ రోడ్ ని పునరుద్దరించి మా కాలనీ వాసులకు తగు న్యాయం చేయాలని కోరారు. గత 5 సంవత్సరాల. గూగుల్ దాయ చిత్రాలను తమరి పరిశీలనార్థం ఇందులో జత చేస్తున్నామన్నారు.

**గత 30 ఏళ్ళ క్రితం బీటీ రోడ్డు.....**

గత 30 ఏళ్ళ క్రితం ప్రభుత్వ నిధులతో బీటీ రోడ్డు వేశారని, అప్పుడు ఇటు అటు రాకపోకలకు సులువుగా ఉండేదని స్థానికులు తెలిపారు. మధ్యలో ప్రైవేటు వ్యక్తి వచ్చి రోడ్డును ఆక్రమిస్తే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. లోపాయకారి ఒప్పందం ఏమైనా ఉంటుందా అనే అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి కబ్జాను తొలగించి రోడ్డు ను పునరుద్ధరించాలని లేదంటే ఆందోళన చేయాల్సి వ ~ ు ం ద ~ ని హెచ్చరించారు. ఆది వంద సంవత్సరాల రోడ్డు గ%శీ%గారం మల్లేష్ మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి వెళ్ళే ఈ రహదారి వంద సంవత్సరాల కంటే ముందు నుండే వాడుకలో ఉందని దీని ద్వారా నే తమ తాతలు, తండ్రులు, తాము రాకపోకలు సాగించేవారమని గ్రామస్థుడు గంగారం మల్లేష్ తెలిపాడు. ఈ మధ్యలో ఎవరో కబ్జాదారులు వచ్చి స్థలం మాది అంటూ అడ్డుకోవడం సరికాదని, దాన్ని ఆపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఇప్పటికైనా దాన్ని కబ్జాదారుల నుండి రోడ్డు ను కాపాడాలని మక్త మహబూబ్పేట్ గ్రామస్తులు డిమాండ్ చేశారు.



## చరిత్రాత్మక నగరం వరంగల్‌లో

# ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ ప్రారంభం

**-సినీతార శ్రీలీల జ్యోతిని వెలిగించి ప్రారంభించారు**



**శేరిలింగంపల్లి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** రీటైల్ వ్యాపారంలో బ్రాండ్ ఇమేజ్ సృష్టించిన ఆర్.ఎస్. బ్రదర్స్, దక్షిణ భారతదేశంలో విస్తరణలో భాగంగా, 2025 నవంబరు 6వ తేదీన, తెలంగాణలో చరిత్ర సృష్టించిన వరంగల్ నగరంలో తమ సరికొత్త షోరూమ్ అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది. వ్యాపారరంగంలో ప్రముఖ దార్శనికులైన పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి. ప్రసాదరావు దివంగత పి. సత్యనారాయణ సుదూర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ సంప్రదాయాన్ని, ఆధునిక ఫ్యాషన్ను మేళవించి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందులో భాగంగా వరంగల్‌లోని సరికొత్త షోరూమ్ వైవిధ్యభరితమైన అభిరుచులు కలిగిన నగరవాసుల హృదయాల్ని చూరగొంది. ప్రముఖ సినీతార శ్రీలీల ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతిని వెలిగించి, కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె సరికొత్త షోరూమ్ను సందర్శించి వరంగల్‌లోని షాపింగ్ ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. బ్రదర్స్ రీటెయిల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున్న పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో, సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించగలమని, ఇతర ప్రాంతాలలో కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని చెప్పారు. వరంగల్‌లో షోరూమ్‌లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో – కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబింబించే వుమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ రూ. 149ల ప్రారంభ ధరతో కొనుగోలుదారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్ట్రన్‌వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి. సంస్థ ఛైర్‌పర్సన్, హోల్ టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు, తమ వరంగల్ షోరూమ్‌లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలంకరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీర్ల రాజమౌళి, భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని, తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు. సంస్థ హోల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు వరంగల్‌వాసులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ వరంగల్‌లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో, అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్‌కి విచ్చేయాల్సిందిగా కోరారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**రాజేంద్రనగర్ లో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం**
**200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు**
**పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** మహిళా సాధికారతె లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 200 మంది మైనార్టీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వం మహిళల కొరకు అనేక పథకాలు తీసుకువచ్చింది అన్నారు. నియోజకవర్గంలో పేదరికం ఉన్న మైనారిటీ మహిళల స్వయం ఉపాధి పొందేందుకు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ కుట్టు మిషన్లు పంపిణీ తోడ్పాటున అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా



శక్తి పథకం ద్వారా మహిళలకు వృత్తి నైపుణ్యాలను పెంచి సొంత కాళ్లపై నిలబడేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ పథకం 200 కుట్టు మిషన్లు మైనార్టీ మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ప్రతి మహిళ ఆర్థికంగా స్థిరపడాలనేదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మైనార్టీ వెల్ఫేర్ నాయకులు నవీన్ రెడ్డి, స్థానిక నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో డ్రగ్స్ ముఠా అరెస్ట్

**- ఆరుగురు అరెస్ట్, మరొకరు పరార్**
**- నిందితుల నుండి 18 గ్రాముల డ్రగ్స్, 130 గ్రాముల గంజాయి, 5 సెల్ ఫోన్లు సీజ్**
**- ఇంస్టాగ్రామ్ ఆధారంగా డ్రగ్స్ సప్లై**
**- బెంగళూరు నుండి తీసుకువచ్చి హైదరాబాదులో అమ్మకం**



**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ తెచ్చి విక్రయిస్తున్న ముఠాను రాజేంద్రనగర్ ఎస్ఓటీ, మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తాలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి ఆరంగర్ వద్ద అమ్ముతున్నారన్న పక్క సమాచారంతో రాజేంద్రనగర్, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు ఒక్కసారిగా తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ తీసుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సంఘటి సంతోష్, గాంధీ సందీప్, కందెపల్లి శివకుమార్ అరెస్టు చేసి విచారించగా బెంగళూరు నుండి తీసుకువచ్చి హైదరాబాదులో అమ్ముతున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి హైదరాబాదులో నివాసం ఉంటున్న రాజమండ్రికి చెందిన పలక సాయిబాబా, హైదరాబాద్ కు చెందిన కొత్త విశాల్



రెడ్డి, పీజ్ శెటి లు పమీర్ లు కొనుగోలు చేస్తున్నారని, మొత్తం ఆరు మందిని అరెస్టు




చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 18 గ్రాముల డ్రగ్స్, 130 గ్రాముల గంజాయి, 5 సెల్ఫోన్లను సీజ్ జరిగిందన్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరు ఇంస్టాగ్రామ్ ఆధారంగా డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించమన్నారు. వీరికి డ్రగ్స్ నైజీరియా దేశం నుండి వస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆరు మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, సిఐ కాస్ట్రో రెడ్డి, ఎస్ఓటి మాదాపూర్ టీం, ఎస్ఓటి రాజేంద్రనగర్ టీం తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ల చంద్రయ్యకు... ఘన నివాళులు

**తలకొండపల్లి నవంబర్06 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ యవ నాయకులు తలకొండపల్లి మండల కేంద్ర మాజీ వార్డు సభ్యులు పెరుమాళ్ల చంద్రయ్య అకాలీ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటనీ తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. పెరుమాళ్ల చంద్రయ్య దశదిన కర్మను గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్స్‌లో కుటుంబ సభ్యులు ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . చంద్రయ్య చిత్రపటానికి నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించి ఉప్పల వెంకటేష్ నివాళులు అర్పించడం జరిగింది. వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం తలకొండపల్లి మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,నాయకులు వీరేశం,బుచ్చిబాబు,యాదయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.





# రైతుల సంక్షేమానికే వ్యవసాయ శాఖకు భూమి

**రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**
**వ్యవసాయ శాఖకు రూ. 4 కోట్ల భూమి రిజిస్ట్రేషన్**
**వ్యవసాయోత్పత్తుల భద్రతకే భూమి రిజిస్ట్రేషన్**
**రైతుల శాశ్వత ప్రయోజనాలకే ప్రభుత్వానికి భూమి**



**యాచారం, నవంబర్ 06 (ప్రజాజ్యోతి)** ఇక మండల పరిధిలోని రైతులు తాము పండించిన వ్యవసాయోత్పత్తుల భద్రత కోసం రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తన భూమిని వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు. తన సొంత గ్రామం యాచారంలో ఉన్న రూ. 4 కోట్ల విలువైన 2 వేల గజాల స్థలాన్ని వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ హర్షన్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖకు భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తన సొంత భూమిని రైతుల ప్రయోజనాల కోసం భూమిని రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు కోదండ రెడ్డి చెప్పారు. అయితే భూమినిచ్చే ప్రతిపాదనను స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి వివరించామని చెప్పారు. 2 వేల గజాల స్థలాన్ని అందులో ఉండే భవనాన్ని వ్యవసాయ శాఖకు రాసిస్తున్నట్లు ప్రకటించారు. మండలంలోని రైతులంతా తమ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునేందుకు, వ్యవసాయ పరికరాలను ఉంచుకునేందుకు ఈ స్థలం ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వానికి భూమిని ఇస్తేనే రైతులకు శాశ్వతంగా ప్రయోజనం చేకూరుతోందన్న ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసిందని చెప్పారు. ఈ ప్రక్రియలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, ఏడీఏ సుజాత, ఏవో రవినాథ్ పాల్గొన్నారు.

# వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలి

**- 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కానీ ఏకైక నియోజకవర్గం చేవెళ్ల**
**- బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని వెంటనే నిర్మించాలని బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 118 నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చినప్పటికీ చేవెళ్ల నియోజకవర్గంలో మాత్రం ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు మంజరై రెండు సంవత్సరాలయిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మొన్న జరిగిన బస్సు రోడ్డు ప్రమాదంలో సుమారు 19 మంది మృతిచెందగా మరో 24 మంది తీవ్రంగా గాయపడిన ఘటన ఎన్ని నిర్లక్ష్యాన్ని స్పష్టంగా బయట పెట్టిందన్నారు. ప్రస్తుతం చేవెళ్లలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సామర్థ్యం తక్కువగా ఉండడంతో గాయపడిన వారిని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది అన్నారు. 2023 ఆగస్టులోనే 100 పడకల ఆసుపత్రి కి అనుమతి లభించినప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఎవరి నిర్లక్ష్యంతో ఈ స్థితి ఏర్పడిందని ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి ప్రభుత్వ వైద్య వసతులను నిర్లక్ష్యం చేయడమేంటని ప్రశ్నించారు. చేవెళ్ల ప్రజల ప్రాణాలను ఇలా ప్రమాదంలోకి నెట్టడం తగదు అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని వైభవ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీనియర్ సిటిజన్స్ నూతన కార్యవర్గం

### అభినందనలు తెలియజేసిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా స్టేట్స్ క్లబ్ లో నూతనంగా ఎన్నికైన సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగిందని ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు అధ్యక్షులు ఎన్ ఆదినారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శిగా ప్రకాశం, ఇతర సభ్యులుగా అమర్నాథ్, శ్యాంప్రసాద్, వీరభద్ర రావు, రామన్ గౌడ్ వారికి శు భాభినందనలు తెలియజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. సహారా స్టేట్స్ కాలనీ ప్రజల అభివృద్ధికి జిహెచ్ఎంసి తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ద్వారా సమాజానికి సేవ చేయాలనే ఆత్మీయత ఎంతో ప్రశంసనీయమైందని అన్నారు. అలాగే, కాలనీలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బి టి రోడ్లను రూ. 1.40 లక్షల వ్యయంతో పునరుద్ధరించగా, రూ. 1.90 లక్షలతో బాక్స్ డ్రైన్ నాలా నిర్మాణం కూడా పూర్తయిందని తెలిపారు. మిగిలిన బి టి రోడ్ల పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ జానీ, శ్రీకాంత్, భీమా నాయక్, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సింగ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలి

### -అనుమతి లేని అక్రమ నిర్మాణాలపై చర్యలు

### -బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

### - బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో సమీక్ష సమావేశం




**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అధ్యక్షతన గురువారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పురోగతి చర్చించి కమిషనర్ సూచనలు చేశారు. అదేవిధంగా త్రాగునీటి వనరులు, వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ఫ్రైడే డ్రైడే, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ మిషినరీ కొనుగోలు, నూతన ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం,ఎల్ఆర్ఎస్ భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణలపై టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి అనుమతులు లేకుండా నిబంధనలు విరుద్ధంగా ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అద్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాధన, స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, అన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, భువన్ జీయో ట్యాగింగ్, ఐజిఆర్ఎస్ రెగ్యులర్, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వహణ మరియు రిపేర్స్, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము పార్కులు, ఓపెన్ స్పేస్, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు నాటుట మరియు సంరక్షణ, అక్కౌంట్స్ విభాగము నుండి చెల్లింపులు, బ్యాలెన్స్ వివరాలు, ఆడిట్ అభ్యంతరాల, సమాచార హక్కు చట్టము-2005 పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వివరాలు, ప్రభుత్వ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, సర్వీస్ మ్యాటర్స్ పై చర్చించడం చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వారిసహాయకులు, వార్డు అధికారులు, డిఈఓలు, డ్బ్లూఐలు,బిసిలు,ఆర్పీలు మరియు శానిటరి జవాన్లు పాల్గొన్నారు.



## మాధవంజి హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

### - అత్యద్భుత నైపుణ్యంతో సాధారణ ప్రసవం చేసిన

### -ప్రసిద్ధ గైనకాలజిస్ట్ డా హిమ బిందు



**మహేశ్వరం, నవంబర్ 06,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం భగవతిపురం మాధవంజి హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స ఒకటి విజయవంతం చేశారు. ప్రసిద్ధ గైనకాలజిస్ట్ డా. హిమ బిందు తుక్కుగూడకు చెందిన మహిళా కు సాధారణ ప్రసవం ద్వారా శిశువుకు జన్మనిచ్చారు. ఈ రోగిణి ముందు ప్రసవం సిజేరియన్ (సి సెక్షన్) విధానంలో జరిగినప్పటికీ, ఈసారి డా. హిమ బిందు అత్యద్భుత నైపుణ్యంతో సాధారణ ప్రసవం చేశారు. సాధారణంగా ఒకసారి సిజేరియన్ ద్వారా ప్రసవం జరిగితే, తర్వాతి ప్రసవాలు కూడా అదే విధంగా చేయాల్సి వస్తుందని వైద్యులు సూచిస్తారు. అయితే డా. హిమ బిందు సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను వైద్యురాలు ప్రోత్సహించారు. మాధవంజి హాస్పిటల్‌లో ఆమె ఆధ్వర్యంలో ఇప్పటికే తొమ్మిది ప్రసవాలు సిజేరియన్ అవసరం లేకుండానే విజయవంతంగా పూర్తి చేశారు. ఈ తాజా ఘటన డా. హిమ బిందు గారి వైద్య నైపుణ్యం, శ్రద్ధ, మరియు రోగుల పట్ల ఉన్న అనురాగానికి నిదర్శనం మాధవంజి హాస్పిటల్‌లో ఇలాంటి అరుదైన సాధారణ ప్రసవాలు తరచూ జరుగుతుండడం గర్వకారణం అని అన్నారు.

## కార్తీక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

### - వార్డు సభ్యునిగా గెలువాని నీవు ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి గురించి మాట్లాడతావా!

### - బీజాపూర్ హైవే తెచ్చిందే ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి


### - చేవెళ్లలో పట్లోళ్లకు రాజకీయ సమాధి తప్పదు

### - చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల నవంబర్ 06(ప్రజా జ్యోతి)**:చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ సమాధి తప్పదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మాజీ ఎమ్మెల్యే విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ... చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఏక వచనంతో బిఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి సంబోధించడం పట్ల ఆయన మండిపడ్డారు. వార్డు సభ్యునిగా గెలవని నీవు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. జాతీయ రహదారి నిర్మాణం పై ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాటలను వక్రీకరించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా చేవెళ్లను మీ కుటుంబం పాలించిందని కానీ అభివృద్ధి మాత్రం చేయలేదని రత్నం అన్నారు. నేటికీ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లేవని ప్రాణహిత చేవెళ్ల ఏమైందంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టు మొబిలైజేషన్ పేరుతో 800 కోట్లు దిగమింగారని ఆరోపించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసిన మీరు చేవెళ్లకు చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి సిగ్గు లేదని ఇప్పటివరకు జాతీయ రహదారి గురించి చేసింది ఏమీ లేదన్నారు. పూడూరులో నేవీ ఆర్డర్ హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి వేల కోట్లు మంజూరు చేయించడంలో ఎంపీ కొండ కృషి చేశారన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య 111 జీవో ఎత్తి వేయిస్తానని చేవెళ్ల అభివృద్ధి చేయిస్తా అంటూ పార్టీలు మారారని మరి జీవో ఎత్తి వేయించాడు అని ప్రశ్నించారు. బీజాపూర్ రహదారిపై ఇంత ఘోరమైన సంఘటన జరిగితే సీఎం రేవంత్ రెడ్డి మౌనం విడాలని అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు గౌడ్ యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, జయశంకర్, ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, అభిషేక్ రెడ్డి, అశోక్, కరుణాకర్ సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం నవీన్ యాదవ్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేసిన టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 06,(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి విశృతం గా ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడలోని ఇంటింటి ప్రచారంలోమహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యాదయ్య, గోపాల్ రెడ్డి, స్వామి నాయక్, బాలకృష్ణ,రాకేష్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లంకాల దీపక్ రెడ్డి గెలుపు కోసం బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

### - ఈటెల రాజేందర్‌కు మంగళహారతులతో ఘన స్వాగతం.

**బోయినపల్లి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి)**:ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్ లో గురువారం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఇంచార్జ్‌గా బాధ్యతలు స్వీకరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, మహిళలు ఈటెల రాజేందర్‌కు మంగళహారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కొనియాడుతూ, రాబోయే ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డికు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయినపల్లి బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, రమేష్, హర్జీత్ సింగ్, అరుణ్, సందీప్, రాజు ముదిరాజ్, ఎగుర్ల మల్లేశ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మాస్కోకు భారతీయ పర్యాటకుల తాకిడి

## - రెండో అతిపెద్ద దేశంగా నిలిచిన భారత్





**శేరిలింగంపల్లి,నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** రష్యా రాజధాని మాస్కోకు భారతీయ పర్యాటకుల తాకిడి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఈ–వీసా సౌలభ్యం,సాంస్కృతిక బంధాలు ఈ పెరుగుదలకు కారణంగా చెప్పవచ్చు. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 40. 8 వేల పర్యాటకులు మాస్కోను సందర్శించారు. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 40 శాతం వృద్ధి నమోదు చేసింది. సీఐఎస్ (పూర్వ సోవియెట్ దేశాల సమాఖ్య) వెలుపల నుంచి వచ్చే దేశాల్లో భారతదేశం పర్యాటకుల రాకలో రెండో స్థానానికి చేరుకుంది. జనవరి నుంచి జూన్ 2025 వరకు సీఐఎస్ వెలుపల ఉన్న దేశాల నుంచి అర మిలియన్ పైగా మాస్కోను సందర్శించారు. ఇది 2024 అదే కాలంతో పోలిస్తే 10 శాతం వృద్ధి చెందింది. మాస్కో సిటీ టూరిజం కమిటీ ప్రకారం.. ఆసియా దేశాల ఆసక్తి పెరగడం, మాస్కోను ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేస్తుండటమే ఈ వృద్ధికి ప్రధాన కారణాలు. ఈ పెరుగుదల హోటల్ రంగంలో కూడా స్పష్టంగా కనిపిస్తోంది. రోస్టాట్ గణాంకాల ప్రకారం, 2024తో పోలిస్తే 2025 జనవరి – జూలై మధ్య మాస్కో హోటళ్లలో విదేశీ పర్యాట కుల సంఖ్య 14 శాతం పెరిగింది. ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్మ్ ఓస్ట్రోవోక్ ప్రకారం.. ఈ వేసవిలో మాస్కోలోని 3, 4, 5 స్టార్ హోటళ్ల బుకింగ్‌లలో 94 శాతం బుకింగ్‌లు సీఐఎస్ వెలుపల నుంచే ఉంది. గత ఏడాది ఇది 85 శాతంగా ఉంది. భారతీయ పర్యాటకులు ముఖ్యంగా మాస్కోలోని ప్రీమియం హోటళ్లలో ఎక్కువగా కనిపిస్తున్నారు.ప్రపంచ ఎంఐసీఈ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్, అండ్ ఎగ్జిబిషన్స్) రంగానికి సంబంధించిన ప్రముఖులు ఒకేచోట చేరే మీట్ గ్లోబల్ ఎంఐసీఈ కాంగ్రెస్ మాస్కోలో నిర్వహించబడుతుంది. ఇది వ్యాపార పర్యాటక రంగానికి కొత్త అవకాశాలు తెరుస్తోంది. భారతీయ పర్యాటకులు మాస్కోను సందర్శించడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి. ఈ–వీసా సౌకర్యం రావడం వల్ల మాస్కో ప్రయాణం మరింత సులభమైంది. ఆహ్వాన పత్రాలు లేదా హోటల్ బుకింగ్ ధృవీకరణలు అవసరం లేకుండా పూర్తిగా ఆన్‌లైన్‌లో కేవలం నాలుగు రోజుల్లో వీసా పొందే అవకాశం ఉండటం భారత పర్యాటకులకు పెద్ద సౌలభ్యం. మాస్కోలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ వేడుకలు, వ్యాపార సదస్సులు, గ్లోబల్ ఈవెంట్లు కూడా భారతీయులను ఆకర్షిస్తున్నాయి.మాస్కోలోని ఆతిథ్య సాంస్కృతిక స్వభావాన్ని, రెండు దేశాల మధ్య ఉన్న సాంస్కృతిక బంధాలను ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్ మాట్లాడుతూ 'సమ్మర్ ఇన్ మాస్కో వంటి కార్యక్రమాలు నగర సాంస్కృతిక జీవనాన్ని మరింత సమృద్ధి చేస్తాయన్నారు. ఇవి మాస్కో ఆతిథ్య స్వభావాన్ని ప్రపంచానికి చూపిస్తాయన్నారు. పర్యాటకులు నగరంలోని ప్రసిద్ధ ప్రదేశాలను మాత్రమే కాకుండా,ఇక్కడి ప్రజలను,వీధులను, పార్కులను చూసే అవకాశం ఉందన్నారు. ఈవెం ట్లు నగ ర నడిబొడ్డున జరుగుతాయి కాబట్టి, పర్యాటకులకు మరింత చేరువగా ఉంటాయని తెలిపారు. మాస్కో భారతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు అనేక ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభించింది. వాటిలో ఇండియన్ వైబ్స్ ఇన్ మాస్కో' గైడ్ ముఖ్యమైనది. ఈ గైడ్‌లో మాస్కోలోని భారతీయులకు అనుకూలమైన హోటళ్ల సమాచారం, భారతీయ వంటకాల రెస్టారెంట్లు, భారత సంస్కృతికి సంబంధించిన ప్రదేశాలు వంటి వివరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ చర్యలు భారత ట్రావెల్ కమ్యూనిటీలో మాస్కో స్థాయిని గణనీయంగా పెంచాయి. 2025లో రష్యాలో మొదటిసారిగా ఓటీఓఏఐ (ఔట్ బౌండ్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కన్వెన్షన్ విజయవంతంగా నిర్వహించడం ఒక ప్రాముఖ్యమైన మైలురాయి. ఈ కార్యక్రమానికి భారతదేశం నుంచి 250 పైగా ప్రముఖ టూర్ ఆపరేటర్లు, మీడియా ప్రతినిధులు, ట్రావెల్ నిపుణులు హాజరయ్యారు.

# కార్తీక మాసంలో అన్నదానం ఎంతో విశిష్టమైనది

## - అన్నదాన ప్రభువు మాధురి అరవింద్ రెడ్డి
## - కొనసాగుతున్న అయ్యప్పస్వాముల మహాపాదయాత్ర



**చేవెళ్ల నవంబర్ 06(ప్రజా జ్యోతి):**ఎంతో పవిత్రంగా, నియమ, నిష్టలతో అయ్యప్ప మాల ధరించి నిత్యం పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు ఒక రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అన్నదాన ప్రభువు మాధురి అరవింద్ రెడ్డి అన్నారు. అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు కొనసాగుతున్న పాదయాత్ర గురువారం బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానం దర్శనానంతరం ఒంటిమిట్ట సీతారామచంద్రస్వామి దేవాలయ దర్శనం శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనం చేసుకుంటూ పవిత్ర పుణ్యక్షేత్రం అరుణాచలానికి చేరుకున్నారు. అరుణాచలంలో పవిత్ర కార్తీక పౌర్ణమి దీపోత్సవ కార్యక్రమంలో స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములకు పలుగుట్ట గ్రామానికి చెందిన కేశపల్లి సరిత సుదర్శన్ రెడ్డి సంతానం అయిన మాధురి అరవింద్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాదయాత్ర చేస్తూ ఉన్న స్వాములకు పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురు స్వాములు మాట్లాడుతూ... అయ్యప్ప స్వాముల యాత్ర బృందానికి బిక్షపెల్లికలు ఏర్పాటు చేయడం సంతోషకరమని అరవింద్ రెడ్డి గారికి పాదయాత్ర బృందం తరపున కృతజ్ఞతలు మరియు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబం పై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సిరిసంపదల ప్రసాదించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి భగవత్ కార్యక్రమాలు ఎన్నో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కందవాడ వెంకటేష్ గురుస్వామి, మహేందర్ స్వామి, రాంప్రసాద్ స్వామి, నస్కల్ వెంకటేష్ గురుస్వామి, పెద్దమంగళరం శ్రీనివాస్ స్వామి, పామెన శ్రీకాంత్ స్వామి, రేగడి దోసాడ సాయినాథ్ స్వామి, సుశాంత్ స్వామి, పెద్ద ఉమెతల్ మహేష్ యాదవ్ స్వామి, ప్రముఖ వ్యాపారవేత లక్ష్మణ్ సేట్ స్వామి, నారాయణదాసు గూడ మల్లేష్ గురుస్వామి, మురళి గౌడ్ స్వామి, సుమన్ గౌడ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే సహించేది లేదు

## - జర్నలిస్టును సమస్యలను విస్మరిస్తే ఆందోళన బాట తప్పదు
## - టీయూడబ్ల్యూజేరాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం






**తలకొండపల్లి నవంబర్06 (ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వం మాదిరిగానే,ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలు,వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా,జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు,ఆరోగ్య పథకం,అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్,వరంగల్,కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి,ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ,సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు,స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్,ఎం.ఏ. మాజీద్,జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి,జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సంపత్ కుమార్,గాడిపల్లి మధు గౌడ్,కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జి.మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి,రాష్ట్ర చిన్న,మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు,అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎంపీ పై అనుచిత వాక్యాలు చేసిన కార్తీక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

## కార్తీక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
## తుక్కుగూడ బిజెపి నాయకుడు జాపాల సుధాకర్



**మహేశ్వరం, నవంబర్ 06,(ప్రజా జ్యోతి)** ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన టిఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని తుక్కుగూడ బీజేపీ నాయకుడు జాపాల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాదంలో దాదాపు 20 మంది చనిపోవడం యావత్ దేశాన్ని శోకసంద్రంలో ముంచింది. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు. గత 30 40 సంవత్సరాల నుండి రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న సబితా ఇంద్రారెడ్డి ఏం చేసిందని చేవెళ్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆమె తనయుడు ఒక వీధి రౌడీలా ఒక అజ్ఞానిలా మాట్లాడే విధానం చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సిగ్గుపడుతున్నారు. మిడిమిడి జ్ఞానంతో ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా గెలవని కార్తీక్ రెడ్డి పార్లమెంట్ మెంబర్ అయిన సీనియర్ బిజెపి నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై మాట్లాడే విధానం యావత్ రాష్ట్రం చి చి అనే విధంగా ఉందనిఉందని కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన డబ్బులను సద్వినియోగం చేసుకోకుండా రంగారెడ్డి జిల్లాకు మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి ఏం చేసిందని అడుగుతున్నాం ఎక్కడ అభివృద్ధి చేసిందని ప్రశ్నిస్తున్నాం 'మహేశ్వరం నియోజకవర్గానికి రెండు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసి ఏం అభివృద్ధి చేశారని జిల్లా మంత్రిగా ఉండి కనీసం మీ సొంత ప్రాంతమైన చేవెళ్లను అభివృద్ధికి చేయకపోవడం అభివృద్ధి చేయకపోవడం అటుంచి కనీసం చిన్నచిన్న అవసరాలు కూడా ప్రజలకు తీర్చలేని నాయకురాలుగా చరిత్రలో నిలిచిపోతుందని తెలుసుకోవాలని అన్నారు.'మీకంటే పెద్దవారితో ఎలా మాట్లాడాలో ఎలాంటి మర్యాద ఇవ్వాలో తెలుసుకొని మాట్లాడాలని లేకుంటే నిన్ను మహేశ్వరంలో తిరగనివ్వమని హెచ్చరిస్తున్నామని జాపాల సుధాకర్ అన్నారు.

## ప్రమాద బాధితుని పరామర్శించిన తోటి పోలీస్ సిబ్బంది



**చేవెళ్ల నవంబర్ 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మిర్జాగూడ రోడ్డు ప్రమాదంలో గాయపడి చేవెళ్లలో పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్యను తోటి పోలీస్ సిబ్బంది గురువారం పరామర్శించారు. వెంకటయ్య త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ప్రమాద ఘటనలో 19 మంది చనిపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు.

## భూ నష్టపరిహారం గురించి రైతులకు వివరించిన కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి టీజీఐఐసి మేనేజర్ గణేష్ తహసీల్దార్ చిన అప్పలనాయుడు



**మహేశ్వరం, నవంబర్ 06,(ప్రజా జ్యోతి)** టీజీఐఐసిఐ టీ భూసేకరణకు సంబంధించి నాగిరెడ్డి పల్లి గ్రామ రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భునష్టపరిహారం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఎకరాకు ఒక కోటి పది లక్షల రూపాయలు భూ నష్ట పరిహారం చొప్పున ఎకరాకు ఒక గుంట ప్లాట్ 121 గజాలు నిర్ణయించడం జరిగిందని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి,టీజీఐఐసి మేనేజర్ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో టీ జీ ఐ ఐ సి మేనేజర్ గణేష్, తహసీల్దార్ చిన అప్పలనాయుడు, ఆర్ ఐ స్వర్ణ కుమారి , ఆర్డీఓ కార్యాలయం డిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు ప్రజల ఆపద్బాంధవుడిలా మనోహర్ రెడ్డి
### -బస్సు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన నేత
### -కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు, నవంబర్ 6ప్రజా జ్యోతి :-** హైదరాబాద్ రోడ్డు మార్గం లోని చేవెళ్ళ వద్ద జరిగిన బస్సు ప్రవాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో ఆయన కృషి వెల కట్టలేనిదని తాండూరు మండలం చెన్ గేష్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వై ప్రవీణ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బాధిత కుటుంబాలను ఓదార్చడంతో పాటు ప్రభుత్వం ద్వారా అందిస్తామన్న పరిహారం సొమ్మును చెప్పిన మాట ప్రకారం అందజేసి అండగా నిలిచారని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజలపై ఉన్న అభిమానాన్ని వెలకట్టలేనిదని చేశారు. అదేవిధంగా ప్రమాదంలో గాయలకు గురైన బాధితులు ప్రతి ఒక్కరిపై ప్రత్యేక దృష్టి పెట్టడం కోసం అధికారి యంత్రంగాన్ని కూడా అప్రమత్తం చేశారని చెప్పారు.

# ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించే స్థాయి కార్తీక్ రెడ్డికి లేదు

### కార్తీక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి
### రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి)** కార్తీక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించే స్థాయి కార్తీక్ రెడ్డికి లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో 19 మంది మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. రెండుసార్లు చేవెళ్ల పార్లమెంట్ నుండి ఎంపీగా గెలుపొందిన కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఏకవచనంతో మాట్లాడుతూ విమర్శించడం బిఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డికి సిగ్గుచేటు అన్నారు. వార్డు నెంబరు కూడా గెలవని నువ్వు రెండుసార్లు ఎంపీగా గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించడం నీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. దాదాపు 30 సంవత్సరాల పాటు చేవెళ్లని మీ కుటుంబం పాలించిన సంగతి మరువకూడదన్నారు. మీ సొంత ప్రయోజనాల కొరకే చేవెళ్ల పేర్లు వాడుకున్నారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క రోడ్డును కూడా వేయలేకపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డును ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మంజూరు చేస్తే దాన్ని అడ్డుకున్నది బిఆర్ఎస్ పార్టీ కాదా అన్నారు. శంషాబాద్ కు మంజూరైన ఆర్టీసీ డిపోను మీ అమ్మగారు సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం కు తరలించింది నిజం కాదా అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతానికి మీరు వెళితే ప్రజలు ఏ విధంగా మిమ్మల్ని నిలదీశారు అందరూ చూశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిర్లక్ష్యం వల్లే ఎంతో మంది ప్రాణాలు పోయాయన్నారు. అధికారం కొరకు పార్టీలు మారి మీరు కూడా ఎంపీ కొండల విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించడం సిగ్గుచేటు అన్న ఇప్పటికైనా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి కార్తీక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు.

# రేడియల్ రోడ్డు నెంబర్ 26 పనులను వెంటనే పూర్తి చేయాలి

### -రేడియల్ రోడ్డు కొరకు రాస్తారోకో చేపట్టిన బిజెపి నాయకులు
### -మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్





**మహేశ్వరం, నవంబర్ 06, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో రేడియల్ రోడ్ నెంబర్ 26 పనులను పూర్తిచేయాలని కోరుతూ మహా ధర్నా చేపట్టి రాస్తారోక నిర్వహించారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ లిరేడియల్ రోడ్ నెంబర్ 26 కంచన్బాగ్ నుండి బాలాపూర్ చౌరస్తా, బడంగ్ పేట్ మీదుగా నాదర్గుల్, ఆదిభట్ల ఔటర్ రింగ్ రోడ్ వరకు 150 ఫీట్ల రోడ్డును 2009లో నాటి కాంగ్రెస్ హయాంలో జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రివర్యులుగా ఉన్నప్పుడు ఈ రోడ్డును సాంక్షన్ చేశారని నాటి నుండి నేటి వరకు ఈ రోడ్డు పనులను ఎవరూ పూర్తి చేయలేదని పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఈ రోడ్డు సరిపోవ-ట్లేదని ఉన్నటువంటి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు తూతూ మంత్రంగా నాటి మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి పనులను ప్రారంభించినట్టు నటించి ప్రజలను నమ్మించి ఓట్లను వేయించుకున్నారన్నారు. నాడు 2017 సంవత్సరంలో ఇదే రోడ్డు కొరకు సబితా ఇంద్రారెడ్డి పాదయాత్ర చేశారని మరి ఇప్పుడు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఈ జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ఈ నియోజకవర్గ సమస్యలను పట్టించుకోవట్లేదని వెంటనే ఈ రోడ్డును పట్టించుకోని పనులను ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఫ్లోర్ లీడర్లు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, బడంగ్ పేట్, నాదర్గుల్ గ్రామ పెద్దలు మరియు వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

### - మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి)** మనిషికి అన్ని అవయవాలలో ప్రధానమైనది నయనం, అందుకే సర్వేంద్రియాన నయనం ప్రధానం అని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. గురువారము రోజు మోమిన్ పేట మండల కేంద్రంలోని రైతు వేదిక లో జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు డీఆర్డీఏ సెర్ప్ డి ఎం అండ్ హెచ్ ఓ వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన శంకర కంటి ఆసుపత్రి, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మారుమూల గ్రామాల్లోని ప్రజలు కంటికి సంబంధించిన ఎలాంటి వ్యాధులు ఉన్న ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి మనిషి పైన ఉందన్నారు. కన్ను లేకపోతే సమాజం అంతా గుడ్డిగా కనిపిస్తుంది అందుకే కంటిని కాపాడుకోవాలంటే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని డాక్టర్ సలహాలు పాటించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించబడతాయన్నారు. ఈ వైద్య శిబిరానికి 112 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు అందులో 32 మందికి శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని కంటి ఆసుపత్రికి తరలించారు వారికి ఉచిత కంటి వైద్య చికిత్స తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ డిపిఎం కొమురయ్య, వైద్యాధికారి సుజలా, సూపర్డెంట్ రాజ మల్లయ్య, ఏపిఎం మధుకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బాల్రాజ్, చంద్రకాంత్, మైపాల్, ఏజాజ్ పటేల్, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు ఆయా గ్రామాల కంటి వైద్య రోగులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే

# ఆందోళన బాట తప్పదు

### - టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం




**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్06(ప్రజా జ్యోతి):** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## మెథడిస్ట్ జాతర కు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం వేలం,

### - మండల అభివృద్ధి అధికారి నర్సిములు.



**ధారూర్ నవంబర్ 06(ప్రజా జ్యోతి)** మండల పరిదిలోని గ్రామ పంచాయతీ కార్యాలయములు స్టేషన్ ధారూర్ దోర్నాల్,గ్రామాల మద్య 103వ "మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ఈ నెల 11.11.2025.నుండి తేది:16.11.2025 వరకు కొనసాగనున్నాయి ఈ యొక్క జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం బహిరంగ వేలం వేయుటకు తేది :07.11.2025 శుక్రవారము నాడు ఉదయం 10:00 గం.లకు మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుగును.కావున ఇట్టి వేలంలో పాల్గొన దలచినవారు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం:10:00 గం.ల నగదు రూపంలో చెల్లించి దరఖాస్తు చేసుకోగలరు.ఇట్టి వేలం పాటలో పాల్గొనదల చినవారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయిలు వారి పేరున గానీ వారి కుటుంబ సభ్యుల పేరున గాని ఉండరాదు.( గ్రామ పంచాయతీ రశీదు పత్రము తప్పనిసరిగా చూయించవలెను.కావున ఇట్టి పేలం పాటలో గెలుపొందిన వారు ఈ జాతర జరుగు తేది :11.11.2025 నుండి 16.11.2025 వరకు ద్విచక్రవాహనాల నుండి రూ. 50/- లు మరియు నలుగు చక్రాల (4) వీలర్‌వాహనదారుల నుండి రు:100/-లు వసూలు చేయుటకు గ్రామ పంచాయతీ యందు తీర్మానించనైనదని మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

## బీసీలకు 42శాతం విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లను వెంటనే అమలు చేయాలి,

### - బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో తాహసిల్దార్ వినతి పత్రం.




**ధారూర్ నవంబర్ 06(ప్రజా జ్యోతి)** బీసీలకు 42శాతం విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లను వెంటనే అమలు చేయాలని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని రిజర్వేషన్ సాధన సమితి,ఎస్సి,ఎస్టి, బిసి,జెఏసినాయకులు శేఖర్,మల్లికార్జున్,రాజు ,రవీందర్,ప్రశాంత్ ,వెంకటేష్,బాల్ రాజ్,శ్రీనివాస్ ముదిరాజ్.అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 42శాతం రిజర్వేషన్లలో ఉప కులాలు ఎ,బి,సి,డి,వర్గీకరణ వెంటనే అమలు చేయాలని అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ నిధులను బిసి విద్యా,ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం తక్షణమే 40,000కోట్ల నిధులు కేటాయించి బిసిల కోసం ఖర్చు చేయాలని హామీలను పూర్తిగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మండల రిజర్వేషన్స్ సాధన సమితి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నియంతలా ప్రవర్తిస్తోంది!

### - సిపిఐ నియోజకవర్గ కొడంగల్ నాయకుడు గంటి సురేష్ కుమార్

తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కొనసాగిస్తే అక్రమంగా కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఐ కొడంగల్ నియోజకవర్గ నాయకుడు గంటి సురేష్ కుమార్ అన్నారు, గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరులో నిరసన వ్యక్తం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ తో పాటు మరికొందరిపై కేసులు నమోదు చేయడం నియంత పాలనకు నిదర్శనం అన్నారు, ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పట్టించుకోకుండా కేసులతో ప్రశ్నించే గొంతుకలను అనచాలని చూస్తే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన




గుణపాఠం చెప్తారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు వెడల్పు చేపట్టక పోవడంతో అనేకమంది రోడ్డు ప్రవాదాలతో అనేకమంది ప్రమా దాలకు గురి అవుతూ మరణిస్తు ంటే రోడ్డు బాగు చేయకుండా అడి గిన వారిపై కేసులు నమోదు చేయ డం దుర్మార్గమైన చర్య అన్నారు, ఇప్పటికైనా కేసులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకు...కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

**పరిగి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని పరిగి కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ సభ్యులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ సభ్యులు శివ, కలిమ్ మాట్లాడుతూ తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల చదువులకు ఆటంకము కలుగకుండ స్కాలర్షిష్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ నాయకులు, భాను ప్రకాష్, మధు, శిషంత్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు వందేమాతరం సామూహిక గీతాలాపన

### - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్06(ప్రజా జ్యోతి):** మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం"జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శు క్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగా వికారాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని అన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడి లో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమా తరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.